BHARATH SAMACHAR DIGITAL

23, నవంబర్ 2025, ఆదివారం

భారత్ సమాచార్

రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్



భారత్ సమాచార్, నంద్యాల జిల్లా: జిల్లాలో శాంతి–భద్రతలను బలోపేతం చేయడం, నేరప్రవృత్తిని అరికట్టడం లక్ష్యంగా జిల్లా ఎస్పీ సునీల్ షారాణ్ ఆదేశాల మేరకు

జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో రౌడీ షీటర్లు, నేరచరిత్ర గల వ్యక్తులకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్‌లో పాల్గొన్న వారికి పోలీస్ అధికారులు చట్టాన్ని గౌరవించి సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు. ఇకపై చట్టవిరుద్ధ పనుల్లో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కుటుంబ భవిష్యత్తుకోసం మార్పు అవసరమని, సమాజంలో మంచి పేరు సంపాదించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా “నేరాలకు స్వస్తి పలకండి” అనే సందేశాన్ని పోలీసులు స్పష్టంగా తెలియజేశారు.

© 2025 Bharath Samachar